గడప గడపలో సంక్షేమ ఫలాలు

రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షుడు మల్లాది విష్ణు


సంక్షేమ పథకాల బ్రోచర్ అందజేస్తున్న మల్లాది విష్ణు, అవుతు శ్రీశైలజ, పెనుమత్స శిరీష

మధురానగర్(విజయవాడసెంట్రల్): ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో గడప గడపకు సంక్షేమ ఫలాలు అందుతు న్నాయని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్య క్షుడు, ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 31వ డివిజన్ 205 వార్డు సచివాలయ పరి ధిలో సోమవారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డెప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజ, స్థానిక కార్పొరే టర్ పెనుమత్స శిరీషతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్లలో ప్రభుత్వం చేసిన మంచితో పాటు ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాసిన లేఖను లబ్ధిదారులకు అందజేశారు. స్థానిక సమస్యలపై ఆరా తీసి, వాటిని పరిష్కరిం చాలని సంబంధిత అధికారులకు సూచిం చారు. 205 సచివాలయ పరిధిలో అక్షరాలా రూ.4,08,61,148 సంక్షేమాన్ని పేదలకు అందజేసినట్లు మల్లాది విష్ణు వెల్లడించారు. పేదల సొంతింటి కలను సాకారం చేస్తూ సచివాలయ పరిధిలో 205 మందికి ఇళ్ల పట్టాలు మంజూరు చేశామన్నారు.

సానుభూతి కోసం చంద్రబాబు డ్రామాలు

రాష్ట్రంలో చంద్రబాబు ఊసరవెల్లి రాజకీ యాలు చేస్తున్నారని ఎమ్మెల్యే మల్లాది విష్ణు మండిపడ్డారు. తన పర్యటనకు ఎక్కడా ప్రజాదరణ లభించకపోవడంతో, చివరకు సానుభూతి మంత్రాన్ని ప్రయోగిస్తున్నారని ఎద్దేవాచేశారు. అధికారంలో ఉండగా రాష్ట్రం లోకి సీబీఐ రాకూడదని, కేంద్రంపై నోటి కొచ్చిన విమర్శలు చేసిన చంద్రబాబు, ఇప్పుడేం ముఖం పెట్టుకుని సీబీఐ విచారణ కోరుతూ కేంద్రానికి లేఖ రాశారని ప్రశ్నిం చారు. ఎక్కడకు వెళ్లిన తెలంగాణ పాట పాడటం జనసేన అధినేతకు పరిపాటిగా మారిందని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో 175 నియోజకవర్గాల్లో వైఎస్సార్ సీపీ జెండా రెపరెపలాడటం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. సీడీఓ జగదీశ్వరి, నాయకులు పెనుమత్స సత్యం, పెనుమత్స పట్టాభిరామ రాజు, మానం వెంకటేశ్వరరావు, బెజ్జం రవి, గుర్రం శ్రీను, నక్కా గోవింద్, అంగిరేకుల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

రూ.40 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన


అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మల్లాది విష్ణు, జానారెడ్డి, అవుతు శ్రీశైలజ


అభివృద్ధి పనులకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే మల్లాది విష్ణు

మధురానగర్(విజయవాడసెంట్రల్): సెంట్రల్ నియోజకవర్గంలో రూ.కోట్లతో రహదారుల అభి వృద్ధి, మరమ్మతులు ముమ్మరంగా జరుగుతు న్నాయని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షుడు, ఎమ్మెల్యే మల్లాది విష్ణు తెలిపారు. దేవీనగర్, బుడ మేరు మధ్యకట్టలో రూ.40 లక్షలతో చేపట్టిన రహ దారుల నిర్మాణాలకు డెప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజ, స్థానిక కార్పొరేటర్ బి.హెచ్.ఎస్.వి.జానా రెడ్డితో కలిసి సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. టీడీపీ హయాంలో ఈ ప్రాంత రోడ్లు పూర్తిగా దెబ్బతిని అధ్వానంగా మారాయని విష్ణు విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చాక డివి జన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఇప్పటివరకు నియోజకవర్గంలోని 71 వార్డు సచివా లయాల పరిధిలో రూ.12.06 కోట్లతో గడప గడ పకు మన ప్రభుత్వం అభివృద్ధి పనులు చేపట్టినట్లు వెల్లడించారు. 14 వార్డు సచివాలయాల పరిధిలో రూ.1.21 కోట్ల మేర పనులు పూర్తయ్యాయని, 27 సచివాలయాల పరిధిలో రూ.5.09 కోట్ల పనులు వివిధ దశల్లో ఉన్నాయని, మరో 30 వార్డు సచివా లయాల పరిధిలో రూ.5.75 కోట్ల విలువైన పను లకు శంకుస్థాపనలు జరిగాయని వివరించారు. ఏఈ(ఇంజినీరింగ్) అరుణ్ కుమార్, నాయకులు శ్రీను, కృష్ణ, ముత్యాలు, ప్రసాద్, రామకృష్ణ, సచి వాలయ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో నియోజకవర్గం

పాయకాపురం(విజయవాడరూరల్): వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో విజయ వాడ సెంట్రల్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో పయనిస్తోందని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్య క్షుడు, ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 61వ డివిజన్ శాంతినగర్‌లో రూ.20 లక్షలతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులకు డెప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, స్థానిక కార్పొరేటర్ ఉమ్మడి రమాదేవితో కలిసి సోమవారం ఆయన భూమిపూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే విష్ణు మాట్లాడుతూ.. గత చంద్రబాబు పాలనలో డివిజన్‌లో జరిగిన అభివృద్ధి శూన్యమని విమ ర్శించారు. చిన్నపాటి వర్షానికీ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యేవారని గుర్తు చేశారు. గత పాలకులకు గాళ్ల వెంకయ్య కాలనీ, ఎలక్ట్రిసిటీ కాలనీ వంటి ప్రాంతాలు ఉన్నట్లు కూడా తెలి యదని ఎద్దేవా చేశారు. తమ ప్రభుత్వం అధి కారంలోకి వచ్చాక ప్రజల అవసరాలను ఎప్పటిక ప్పుడు తెలుసుకుంటూ, తదనుగుణంగా మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని వివరించారు. నాలుగేళ్లలో డివిజన్‌లో రూ.13.15 కోట్ల మేర అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. పాయ కాపురం చెరువు పార్కును రూ.3.71 కోట్లతో ఆహ్లాదకరంగా తీర్చిదిద్ది ప్రారంభించామని వివరించారు. ఏఈ (ఇంజినీరింగ్) అరుణ్ కుమార్, నాయకులు ఉమ్మడి వెంకట్రావ్, నాళం బాబు, ఎస్.కోటేశ్వరరావు, ఆర్.ఎస్. నాయుడు తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో పరిష్కరించండి


ఫిర్యాదులు స్వీకరిస్తున్న మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమిషనర్ స్వప్నిల్‌దినకర్

పటమట(విజయవాడ తూర్పు): ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సకా లంలో పరిష్కరించాలని మేయర్ రాయన భాగ్య లక్ష్మి, వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సూచించారు. వీఎంసీ ప్రధాన కార్యాల యంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సోమవారం జరి గిన స్పందనలో మొత్తం 19 ఫిర్యాదులు వచ్చాయి. పట్టణ ప్రణాళిక విభాగం-9, ఇంజినీరింగ్ విభాగం -2, రెవెన్యూ-1, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు.సి.డి)-6 ఫిర్యాదులు వచ్చాయి. కార్యక్రమంలో అదనపు కమిషనర్(జనరల్), యూసీడీ ప్రాజెక్ట్ ఆఫీసర్ శకుంతల, అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) కె.వి సత్యవతి, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.రత్నావళి, సిటీ ప్లానర్ జి.వి.జి.ఎస్.వి ప్రసాద్ తది తరులు పాల్గొన్నారు.

వీఎంసీలో 'నా భూమి – నా దేశం'


వీఎంసీ కార్యాలయంలో అక్వేరియం వద్ద మేయర్ రాయన భాగ్యలక్ష్మి

పటమట(విజయవాడ తూర్పు): కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు 'మేరీ మిట్టి మేరీ దేశ్ బోలో' (నా భూమి-నా దేశం) లో భాగం గా మట్టి కలశాన్ని నగరపా లక సంస్థ కార్యాలయం కాంపౌండ్‌లోని కమాండ్ కంట్రోల్ రూమ్ వద్ద ఏర్పాటు చేశారు. మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, అధికారులు అందులో మట్టిని వేశారు. మేయర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఈ నెల 14 నుంచి 18వ తేదీ వరకు ఐదు రోజుల పాటు కార్యక్రమం జరుగుతుందని, వీఎంసీ కార్పొరేటర్లు, ఎక్స్-అఫీషియో సభ్యులు ఇందులో మట్టి వేయాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) కె.వి సత్యవతి, చీఫ్ ఇంజినీర్ ఎం. ప్రభాకర్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎ.ఎస్.ఎన్ ప్రసాద్, ఎస్టేట్ ఆఫీసర్ టి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

● జెండా పండుగకు ముస్తాబు






స్వాతంత్ర్య దిన వేడుకలకు సర్వం సిద్ధం చేశారు. మంగళవారం రాష్ట్ర స్థాయిలో నిర్వహించే వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేశారు. జాతీయ పతాకాలతో ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియాన్ని ముస్తాబు చేశారు. ప్రభుత్వ పథకాలను తెలిపే శకటాలు సిద్ధమయ్యాయి. స్థానిక రహదారులను విద్యుత్‌దీపాలతో అలంకరించారు.

-సాక్షిఫొటోగ్రాఫర్, విజయవాడ

చురుగ్గా 'గడప గడపకు' పనులు

పాయకాపురం(విజయవాడరూరల్): గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కా రానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కార్యక్రమంలో ప్రజలు కోరిన అభివృద్ధి పనులకు నిధులు కేటాయి స్తోంది. ప్రతి సచివాలయ పరి ధిలో అభివృద్ధి పనులకు రూ.20 లక్షలు మంజూరు చేసింది. సెంట్రల్ నియోజకవ ర్గంలో ఈ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయి. 64వ డివిజన్ 280వ సచివాలయం పరిధి లోని విలేజి కండ్రిక యాదవుల బజార్‌లో చేపట్టిన డ్రెయిన్ నిర్మాణం ముమ్మరంగా జరుగు తోంది. ఇప్పటికే రెడ్ల బజా రులో మూడు సీసీ రోడ్లు నిర్మిం చామని డీఈ గురునాథం తెలి పారు. ప్రజాశక్తి నగర్ కమ్యూని టీహాలు ఎదురుగా అధ్వా నంగా ఉన్న రోడ్డును రూ.20 లక్షలతో సీసీ రోడ్డుగా నిర్మిం చారు. రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షుడు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు గడప గడ పకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించిన ప్రతి డివి జన్‌లోనూ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో డ్రెయిన్లు, సీసీ రోడ్లు నిర్మించాలని స్థానికులు ఎన్నిసార్లు పాలకులను కోరినా పట్టించుకో లేదు. ప్రస్తుతం ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురికా కుండా, వినతులు అందిన వెంటనే వాటి పరిష్కారానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోంది. ఆ వెంటనే అభి వృద్ధి పనులు ప్రారంభమవుతున్నాయి. 281, 284, 285 సచివాలయాల పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం నిధులతో చేపట్టే అభివృద్ధి పనులకు ఇప్పటికే భూమి పూజలు జరిగాయి. ప్రభుత్వం అభివృద్ధి పనులు చేపట్ట డంతో ఆయా ప్రాంతాల హర్షం వ్యక్తం చేస్తున్నారు.


విలేజి కండ్రికలో చేపట్టిన డ్రెయిన్ నిర్మాణ పనులు

సమస్యల పరిష్కారానికి కృషి



వైఎస్సార్ సీపీ అధికారంలోకి రాగానే ప్రజల సమస్యల పరి ష్కారంపై దృష్టి సారించింది. అందు కోసమే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టింది. ఎమ్మెల్యే మల్లాది విష్ణు డివిజన్లో ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. ఆ సమయంలో ప్రజలు చెప్పిన సమస్యలను పరిష్కరిస్తున్నారు.

– యరగొర్ల తిరుపతమ్మ, 64వ డివిజన్ కార్పొరేటర్

అభివృద్ధి పనులు భేష్



గతంలో ఎన్నడూలేని విధంగా వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పనులు ముమ్మ రంగా జరుగుతున్నాయి. తాగునీటి సమస్య పరిష్కరించ డంతోపాటు రోడ్లు, డ్రెయిన్లు నిర్మిస్తున్నారు. మా గ్రామంలో కర్మల భవనం కూడా నిర్మించారు. ఈ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పనులు చేపట్టడం అభి నందనీయం.

– దేవిరెడ్డి శ్రీనివాసరెడ్డి, విలేజి కండ్రిక

అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలి


సంగీత కళాశాల నుంచి ర్యాలీగా వెళ్తున్న విద్యార్థులు

విజయవాడ కల్చరల్: అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలని సంగీత కళాశాల ప్రిన్సిపాల్ విష్ణుభొట్ల కృష్ణవేణి అన్నారు. సంగీత కళాశాల, ఏపీ భాషా సాంస్కృతిక శాఖ, ఏపీ సృజనాత్మక సమితి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం, ఆజాదీకా అమృత మహోత్సం, నామట్టి నాదేశం కార్యక్రమంలో భాగంగా శోభాయాత్ర నిర్వహించారు. దుర్గాపురంలోని సంగీత కళాశాలలో సోమవారం యాత్రను ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ నేడు స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంటున్నామంటే ఎందరో పోరాటయోధులు ఆత్మబలి దానంతోనే సాధ్యమైందన్నారు. సంగీత కళాశాలలకు చెందిన ఏడువందలమంది విద్యా ర్థులు జాతీయ జెండాను పట్టుకొని దేశ భక్తి గీతాలను ఆలపించారు. అనంతరం బీఆర్టీఎస్ రోడ్డు మీద శోభాయాత్ర చేశారు. కార్యక్రమంలో సంగీత కళాశాల అధ్యాపకులు కందుల లక్ష్మి, అంపోలు శోభాలక్ష్మి, మల్లాది కార్తీక త్రివేణి, ఎం.మాధురి తదితరులు పాల్గొన్నారు.


జాతీయ జెండాలతో విద్యార్థులు


విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

క్లుప్తంగా

నేడు కబేళా, చేపల మార్కెట్లు, మాంసం దుకాణాలకు సెలవు

పటమట(విజయవాడతూర్పు): స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం నగ రంలోని కబేళాకు సెలవు ప్రకటించామని వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. సోమ వారం రాత్రి నుంచి కబేళాలో జంతువులను వధించటం నిషేధించామని నగరంలో ఉన్న అన్ని చికెన్ షాపులు, మటన్ షాపులు, చేపల మార్కెట్లు అన్నీ మాంసం విక్రయాలకు అనుమతి లేదని ప్రకటనలో పేర్కొన్నారు. నిషేధ సమయంలో జీవాలను వధించినా, మాంసం దుకాణాలు నిర్వహించినా, విక్రయిం చినా వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అంబేడ్కర్ విగ్రహ నిర్మాణ పనుల పరిశీలన

పటమట(విజయవాడతూర్పు): నగరంలోని స్వరాజ్య మైదానంలో నిర్మాణంలో ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ 125 అడుగుల విగ్రహం, స్మృతి వనం పనులను సోమవారం నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్ అధికారులతో కలిసి పరిశీలించారు. సుందరీకరణ పనులను ఎక్కడెక్కడ ప్రారం భించాలో పరిశీలించి అధికారులకు సూచిం చారు. హరిత హారంలో మొఘల్ గార్డెన్ ల్యాండ్ స్కేపింగ్ భాగాలు, వెదురు ఫ్రేమ్‌లో బౌగెన్విలేయా మొక్కలు, గులకరాయి నమూ నాలు, జాతీయ పక్షి నెమలి ఆకృతిని అందం గా తీర్చిదిద్దాలని ఆదేశించారు. అంబేడ్కర్ చూపుడు వేలును అత్యంత జాగ్రత్తగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పర్యటనలో ప్రాజెక్టు డైరెక్టర్ కె.అనిల్ కుమార్, మేనేజర్ కె.కృష్ణ మోహన్, తదితరులు ఉన్నారు.

నీలకంఠేశ్వరస్వామికి అన్నాభిషేకం



మధురానగర్(విజయవాడసెంట్రల్): అయోధ్య నగర్ శ్రీదత్త సాయి శివకామేశ్వరి పీఠంలో సోమవారం శ్రీధర్మపరిషత్ మహాసంస్థానం ఆధ్వర్యాన మాసశివరాత్రి పూజలు ఘనం గా జరిగాయి. నీలకంఠేశ్వర స్వామికి అర్చ కులు మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభి షేకం, అన్నాభిషేకం, రుద్రాభిషేకం నిర్వహిం చారు. స్వామికి ప్రీతికరమైన మాస శివరాత్రి, సోమవారం కలిసి రావటంతో పెద్ద సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకున్నారు. కార్యక్ర మాలను పీఠం వ్యవస్థాపకుడు అవ్వా హేమ సుందర వరప్రసాద్ పర్యవేక్షించారు.

కాశీవిశ్వేశ్వరుడికి ప్రత్యేక అభిషేకాలు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): గవర్నర్ పేట చల్లపల్లి బంగ్లా సమీపంలోని శ్రీ కాశీ విశ్వే శ్వర, అన్నపూర్ణ దేవస్థానం సోమవారం అధిక శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని స్వామికి ప్రత్యేక హోమాలు, అభిషేకాలు నిర్వహిం చారు. శ్రీ గురు గ్రహ పాశుపత మహా రుద్ర హోమం, సర్వ దేవత హోమాలు, మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం, బిల్వార్చన, పుష్పార్చన, పల్లకి సేవ, శాంతి కల్యాణాన్ని కనుల పండువగా జరిపించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన పూర్ణాహుతి కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లాది విష్ణు పాల్గొని, స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి నూతక్కి వెంకట సాంబశివరావు పర్యవేక్షణలో హోమాలు జరిగాయి.

విభజనపై ఫొటో ఎగ్జిబిషన్

రామవరప్పాడు: విజయవాడ రూరల్ మండ లంలోని రామవరప్పాడు గ్రామంలో ఉన్న ఇండియన్ బ్యాంకు బ్రాంచ్‌లో సోమవారం విభజన భయానక దినోత్సవాన్ని పురస్కరిం చుకుని ఫొటో ఎగ్జిబిషన్‌ను నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధురాలు చావా బేబి సరోజిని ఎగ్జిబిషన్ ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంతో మంది వీరుల త్యాగాల ఫలితంగా మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. ఈ కార్యక్ర మంలో డీజీఎం వీవీఆర్ సుబ్రహ్మణ్యం, ఏజీఎం బిశ్వనాథ్ దాస్ తదితరులు పాల్గొన్నారు.